CIN No. : L24230TG1995PLC020093

# CONCORD DRUGS LIMITED

Regd. Office & Factory : Survey No. 249, Brahmanapally Village, Hayathnagar Mandal, R.R. Dist. - 501 511. (T.S) INDIA.
Admin Office : 3-11-451, L B Nagar, Hyderabad - 500074
E-mail : concorddrugsltd@gmail.com Ph.No : +91 9052779505 Website : www.concorddrugs.in

Date: 30.05.2025

To,
**BSE Limited,**
Phiroze Jeejeebhoy Towers,
Dalal St, Fort, Mumbai,
Maharashtra 400001

**Scrip Code: 538965**

Dear Sir/Madam,

**Sub: Compliance with Regulation 47 of the SEBI (Listing Obligation and Disclosure Requirement) Regulations, 2015**

Pursuant to the provisions of Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed a copy of the newspaper publication on the Audited (Standalone and Consolidated) financial results of the company for the Quarter and year ended 31st March, 2025 published in Financial Express (English) and Prajashakti (Telugu).

We request you to take this on record.

Thanking you
Yours Sincerely,

For **Concord Drugs Limited**

Concord Drugs Limited * Hyderabad *

S. N. Reddy

**NAGI REDDY SEELAM**
Chairman and Managing Director
(DIN: 01764665)

Encl: As above

# నకిలీ విత్తనం మాట వినిపించొద్దు

- 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు.. దేశంలోనే గొప్ప నిర్ణయం
- అట్టహాసంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో నకిలీ విత్తనాల మాటే వినిపించకూడదని, నకిలీలు విక్రయించాలంటేనే భయం కలిగే రీతిలో చర్యలుండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. వానాకాలం సాగుకోసం రాష్ట్రంలో ఎరువులు, విత్తనాలు కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే రికార్డు స్థాయిలో ఈ సీజన్‌లో 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరణలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ముందంజలో ఉండటం అభినందనీయమని తెలిపారు. పేదల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం దేశ చరిత్రలోనే చారిత్రక నిర్ణయంగా అభివర్ణించారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి నడుం కట్టామన్నారు. చట్టాల ద్వారా వచ్చిన హక్కులను కాలరాసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చిందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని బంగాళాఖాతంలో కలిపి.. రైతులకు సరళమైన, సులభమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు. భూ భారతి అమల్లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద ఎర్రుపాలెం, ములుగుమాడును ఎంపికచేశామని, జూన్ 3 తర్వాత అక్కడ సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి

**అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు దక్కాలని, అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నిరంతరం చెక్ చేయాలన్నారు. నకిలీ విత్తనాలపై తీసుకుంటున్న చర్యలను వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు.

**విత్తనాల కొరత రావొద్దు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

విత్తనాల కొరత రాకుండా జిల్లాల్లో అధికారులు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. స్టాక్ వివరాలను రెగ్యులర్‌గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉంచాలని కోరారు.

**పొజిషన్‌లో ఉన్న పేదలకు పట్టాలు: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

అసైన్డ్ భూముల్లో పొజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలివ్వాలని ప్రభుత్వం భావిస్తోందని, సంబంధిత ప్రతిపాదనలు సమర్పించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. సాదా బైనామాలో ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తిరస్కరించాలని అన్నారు. హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని తెలిపారు. జూన్ మూడు నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కామన్ స్కూల్ సాధనే మా ఎజెండా

- టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో అధ్యక్షులు అనిల్‌కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యావిధానాన్ని సాధించడమే తమ ఏజెండా అని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో టిపిటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆ సంఘం జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేసినప్పుడే విద్యా రంగంలో అంతరాలు తొలగిపోతాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. విద్యకు సరిపడా బడ్జెట్‌ను కేటాయించడం లేదన్నారు. సర్కారు బడుల్లో విద్యార్థులు తమ భవిష్యత్తును నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వ బడులను ఉపాధ్యాయులు కాపాడుకుంటూనే విద్యా ప్రమాణాల పెంపు కోసం కృషి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేయడానికే నూతన విద్యావిధానం (ఎన్ఇపి-2020)ని తెచ్చిందని విమర్శించారు. విద్యా ప్రయివేటీకరణను బలోపేతం చేసేదిగా ఉందన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని కోరారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని చెప్పారు. 317 జిఒ బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు హనుమాండ్లు, మాజీ అధ్యక్షులు సిహెచ్ రాములు, వై అశోక్‌కుమార్, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం ప్రకాశ్‌రావు, మాజీ సంపాదకులు విఆర్ శర్మ, రాష్ట్ర కార్యదర్శి డి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒఆర్ఆర్ నుంచి కొండాపూర్‌కు ఫ్లైఓవర్

త్వరలో ప్రారంభం • తప్పనున్న ట్రాఫిక్ తిప్పలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ వరకు త్వరలో ఫ్లై ఓవర్ ప్రారంభం కానుంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి కొండాపూర్‌కు వెళ్లే అత్యాధునిక మల్టీ-లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. దీన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ మొదటి వారంలో ప్రారంభించనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గనుంది. దీంతో ప్రయాణ సమయం సైతం ఆదా కానుంది.

**ప్రాజెక్టు వివరాలు**

ఈ ఫ్లైఓవర్‌ను రూ.178 కోట్ల వ్యయంతో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఆర్‌డిపి) కింద నిర్మించారు. 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్లతో ఇది అందుబాటులోకి రానుంది. ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ స్థాయి నిర్మాణం కావడం దీని ప్రత్యేకత. గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, దానిపై శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉండగా, ఇప్పుడు దానికి పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించారు.

**తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు**

గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను ఈ ఫ్లైఓవర్ చాలా వరకు తగ్గిస్తుంది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. ప్రయాణ సమయం ఆదాతోపాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్, అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు వెళ్ళేందుకు గచ్చిబౌలి వద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు ఉంది.జీహెచ్ఎంసీ అధికారులు ఈ ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేశారు. గతంలో కొన్ని కారణాల వల్ల ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి.

# త్వరలో ఆశా వర్కర్లకూ జీతాల పెంపు

- తల్లిదండ్రులు లేని పిల్లలకు 'మిషన్ వాత్సల్య' కింద నెలకు రూ.4 వేలు అందజేత
- ఇందిరమ్మ అమృతం ప్రారంభోత్సవ సభలో మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తొలి బడి అమ్మవడి.. మలి బడి అంగన్వాడీ బడి.. అని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ ఎంపీ పోలిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటీడీఏ పీఓ రాహుల్‌తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా మూడు జిల్లాల్లో 50,269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల అనారోగ్యాలకు, పౌష్టికాహార లోపానికి గురవుతున్నారని తెలిపారు. దాంతో 14 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్‌తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందిస్తామన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కీలు ఉంటాయని, రోజుకు ఒక చిక్కి తినడం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైంలో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి, శక్తిని పెంపొంచే విధంగా పని చేస్తాయని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలన్నింటినీ ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చామని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందిస్తామన్నారు. ప్రయివేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల డబ్బులు వృథా చేసుకోవద్దన్నారు. అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణులు కింద కూర్చోకుండా బల్లలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ తయారు చేసిన వేస్ట్ నుంచి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్ర వ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్ట మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు అందించడానికి ఆమోదం తెలుపుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. అలాగే, రాబోయే కాలంలో ఆశా వర్కర్ల జీతాల పెంపు, రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న, ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమన్నారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు రూ.4 వేలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన రూ.74.64 లక్షల చెక్కును పిల్లలకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

## సిఎస్‌తో ట్రైనీ ఐఎఎస్‌ల భేటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో 2024 బ్యాచ్‌కు చెందిన శిక్షణలో ఉన్న ఐఎఎస్ అధికారులు సమావేశమయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎస్ తెలంగాణ రైజింగ్ మోడల్ ఏ విధంగా ఉందో వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి తెలిపారు. పరిపాలనలో తనకున్న అపార అనుభవాలతో మార్గనిర్దేశనం చేశారు.

## రిఫరల్‌కే పరిమితం కావొద్దు

- చిన్నచిన్న వ్యాధులకు మీరే వైద్యం చేయండి
- మీ సామర్థ్యం నిరూపించుకోండి
- సింగరేణి ఏరియా ఆస్పత్రుల వైద్యాధికారులతో సిఎండి బలరాం


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎండి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సింగరేణి ఏరియా ఆస్పత్రుల వైద్యాధికారులు రోగులను పెద్దాస్పత్రులకు రిఫరల్ చేయడానికే పరిమితం కావొద్దని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. చిన్నచిన్న వ్యాధులకు అక్కడికక్కడే సొంతంగా వైద్యం చేసి, వారిలోని సామర్థ్యాన్ని వినియోగించాలని సూచించారు. ఏటా సింగరేణి వైద్యవిభాగానికి రూ.400 కోట్లు ఖర్చవుతున్నదని తెలిపారు. కేసులన్నీ రిఫరల్ చేస్తే వైద్యుల నైపుణ్యత ఏమిటని ప్రశ్నించారు. సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. గురువారంనాయు ఆయన సింగరేణి అన్ని ఏరియా ఆస్పత్రుల పనితీరుపై వైద్యాధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కోవిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే చాలాసార్లు చెప్పాననీ, అయినా కొన్ని ఏరియా ఆస్పత్రుల నుంచి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ చూపట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి తన తనిఖీల్లో ఆస్పత్రుల్లో వైద్య పరికరాలు, మందులు లేవనే విషయం తెలిస్తే ఉపేక్షించబోననీ, శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏరియా ఆస్పతులకు ఇప్పటికే వైద్యులు, టెక్నీషియన్లను కేటాయించామనీ తెలిపారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆస్పత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నా, అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారనీ, దీనివల్ల గత మూడేండ్లలో రూ.30 కోట్లు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ.100 కోట్లకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఏరియా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నామనీ, హైదరాబాద్‌లోనూ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణరావు, కె.వేంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎమ్ సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్వీ రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

- ముగిసిన సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈనెల 22న ఈ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ (పేపర్-1) పరీక్షలను నిర్వహించామని తెలిపారు. 17 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, 14 (82.35 శాతం) మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ముగ్గురు (17.65 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ (పేపర్-2) పరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు. ఐదు మంది దరఖాస్తు చేస్తే వంద శాతం హాజరయ్యారని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని వివరించారు. ఈ పరీక్షలను విజయవంతం చేసిన వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో గురువారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చేనెల ఒకటో తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనం ప్రక్రియ జరుగుతున్నది. వచ్చేనెల రెండో వారంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యే అవకాశమున్నది.

## బిఆర్ఎస్‌ను బిజెపికి అప్పగించే యత్నం

- కోవర్టులే నన్ను ఓడించారు : కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్ ఎంపి స్థానానికి 2019లో ఎన్నికలు జరిగినప్పుడు... పార్టీలోని కోవర్టులే తనను ఓడించారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వారు తనకు వ్యతిరేకంగా పని చేశారంటూ ఆమె వాపోయారు. పార్టీకి సంబంధించి పలు విషయాలను పేర్కొంటూ కొద్ది రోజుల క్రితం ఆమె తన తండ్రి, మాజీ సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన సంగతి విదితమే. అది బయటకు రావడంతో కవిత పార్టీ మారబోతున్నారు.. కొత్త పార్టీ పెడతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆమె పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తన అన్న కెటిఆర్‌తోపాటు ఇతర నేతలపైన ఆమె పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తాను నిజామాబాద్ ఎంపిగా ఓడిపోయిన సందర్భంలో ఆ జిల్లాలో తనకు ప్రొటోకాల్ ఉండాలనే ఉద్దేశంతో కెసిఆర్ తనకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారని తెలిపారు. ఈ వాస్తవాలు తెలియని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కోసం కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేసిన చరిత్ర తనకుందని వివరించారు.

కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిస్తే బిఆర్ఎస్ నేతలు ఎలాంటి కార్యాచరణ తీసుకున్నారంటూ కవిత ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేవలం ట్విట్టర్‌లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తుందా? అంటూ కెటిఆర్‌నుద్దేశించి ఆమె పరోక్షంగా ఎద్దేవా చేశారు. పార్టీ నాయకుల కాలేజీలపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లను పంపితే ఎవరైనా అడ్డుకున్నారా? అంటూ నిలదీశారు. 'బిఆర్ఎస్‌లో మీరు పెంచి పోషించిన ఎంపిలు ఏ పార్టీలోకి వెళ్లారు...?' అని ప్రశ్నించారు. వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ సభ కెసిఆర్ వల్లే జయప్రదమైందని తెలిపారు. ప్రస్తుతమున్న వాళ్లు ఆయనకంటే పెద్ద నాయకులు కాదంటూ ఎద్దేవా చేశారు. 'నా తండ్రికి నేను లేఖ రాస్తే తప్పేముంది? ఆయనకు ఇప్పటి వరకూ వంద లేఖలు రాశాను. నేను మా నాన్నకు లెటర్ రాసిన ప్రతీసారి ఆయన దాన్ని చదివి, వెంటనే చింపేస్తారు. ఈసారి మాత్రం అది ఎలా లీకయిందో తెలియదు. దాన్ని ఎవరు లీక్ చేశారో తెలియాలి...' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తానెప్పుడూ పార్టీ లైన్ దాటి పని చేయలేదని స్పష్టం చేశారు. 'నేను అసలు మంచిదాన్ని కాదు.. నా జోలికి ఎవరూ రావొద్దు...' అంటూ హెచ్చరించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని మరచిపోయే విధంగా నేతలు పనిచేస్తున్నారంటూ ఆమె వ్యాఖ్యానించారు.

పార్టీలో కోవర్టులున్నారని చెబితే... వారిని కంట్రోల్ చేయకుండా తన మీద పడి ఏడుస్తారెందుకంటూ కవిత ప్రశ్నించారు. కోవర్టులను కంట్రోల్ చేయకపోవటం ఎవరి తప్పని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ ప్రభుత్వం మారిస్తే.. బీఆర్ఎస్ తరపున ఎందుకు ఆందోళనలు చేయలేదన్నారు. దానికి భిన్నంగా రేవంత్, అదానీ... ఇద్దరు దోస్తులంటూ టీషర్టులు వేసుకుని ధర్నాలు చేశారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంతోపాటు ఇతర సాగునీటి పారుదల ప్రాజెక్టులపై తెలంగాణ జాగృతి, వికాస సమితి మాత్రమే మాట్లాడున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి అంశాలపై బీఆర్ఎస్ తరపున నేతలు ఎందుకు పోట్లాడటం లేదని ప్రశ్నించారు.

పార్టీ నుంచి తనను ఎవరూ బయటకు పంపలేరంటూ కవిత ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ నేతలతో మాట్లాడాననేది శుద్ధ అబద్ధమని కొట్టిపారేశారు. తెలంగాణ కోసం 2013లో ఒక్కసారి మాత్రమే ఆ పార్టీ అధిష్టానంతో మాట్లాడానని తెలిపారు. అయినా కాంగ్రెస్ అనేది మునిగిపోయే నావంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ సీరియస్‌గా ఉండి, కరెక్టుగా పని చేస్తే బీజేపీ గెలిచేదే కాదని అన్నారు. 'ఎవరు అవునన్నా కాదన్నా నా పార్టీ బీఆర్ఎస్.. నా నాయకుడు కేసీఆర్...' అని స్పష్టం చేశారు. పార్టీలో కేసీఆర్ మాత్రమే నాయకుడంటూ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు ఇచ్చే మర్యాద, ప్రొటోకాల్ ఆయనకు ఇస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం సిఎం రేవంత్ దగ్గరున్న నాయకుల్లో చాలా మంది బిఆర్ఎస్ నుంచి (కెటిఆర్ గ్రూపు) వెళ్లిన వారు కాదా? అని ప్రశ్నించారు. దామోదరరావు, గండ్ర మోహనరావు ఎవరికి దగ్గరో మీకు తెలుసా? అంటూ నిలదీశారు. తనను పార్టీ నుంచి దూరం చేస్తే ఎవరికి లబ్ది జరుగుతుందో వారికే (కెటిఆర్ గ్రూపు) తెలుసునని అన్నారు. అందుకే కెసిఆర్‌ను, తనను విడదీసేందుకు కుట్రలు పన్నుతున్నారని వాపోయారు.

రాష్ట్రంలో బిజెపిని కట్టడి చేయకుండా బిఆర్ఎస్‌ను గంపగుత్తగా ఆ పార్టీకి అప్పగించేందుకు ప్రయత్నం జరుగుతోందని కవిత ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. తమ పార్టీలోని కొందరు సీనియర్ నేతలు కాంగ్రెస్, బిజెపి నాయకులతో సఖ్యతగా ఉంటున్నారని ఆరోపించారు. అయితే తాను మాత్రం బిజెపిలో బిఆర్ఎస్ విలీనం కాకుండా అడ్డుకున్నానని తెలిపారు.

## వారంతా కెసిఆర్ గురుకులాల విద్యార్థులే

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ సిఎం కెసిఆర్ హయంలో గురుకులాల ఏర్పాటు, వాటిపై పెట్టిన ప్రత్యేక శ్రద్ధతో క్రమపద్ధతిలో మంచి ఫలితాలు సాధించాయని విద్యాశాఖ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. గురుకులాలకు కెసిఆర్ ఏమీ చేయలేదన్నట్టు సిఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో 6,052 మంది విద్యార్థులు ప్రముఖ విద్యాసంస్థల్లో ఐఐటి, ఎంబిబిఎస్, ఐఐఎంలలో ర్యాంకులు సాధించారని గుర్తుచేశారు. ఈ ఏడాది మంచి ర్యాంకులు సాధించిన వారికి బిఆర్ఎస్ తరపున అభినందనలు తెలిపారు. కెసిఆర్ హయాంలో క్రమపద్ధతిలో చేసిన ప్రయత్నాలతోనే ఈ ఏడాది కూడా విద్యార్థులు విజయం సాధించారని ఆమె చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లంటూ ప్రచార ఆర్భాటమే తప్ప వాటిపై స్పష్టత లేదని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ ఆ స్కూళ్లను వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు. అయితే ఆ స్కూళ్ల అంచనా వ్యయాన్ని రూ.80 కోట్ల నుంచి రూ.200 కోట్లకు ఎందుకు పెంచారు? అని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లను ఏం చేస్తారని ప్రశ్నించారు. ఎంత మందికి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో అవకాశం కల్పిస్తారో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే 2 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసేసిందని విమర్శించారు. విద్యా కమిషన్ వేసి ఏడాది గడుస్తుందనీ, ఏం సాధించిందని నిలదీశారు. కెసిఆర్ హయంలో గురుకులాల్లో నాణ్యత గల విద్య లభిస్తోందని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడైందని గుర్తుచేశారు.

LAURUS Labs
Chemistry for Better Living

**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్**

CIN: L24239AP2005PLC047518

**రిజిస్టర్డు ఆఫీసు:** లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021 ఆంధ్రప్రదేశ్.

**కార్పొరేట్ ఆఫీసు:** 2వ అంతస్తు, సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

**ఫోన్:** +91 40 3980 4333; **ఫ్యాక్స్:** +91 40 3980 4320

**ఇమెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

**ప్రకటన**

కంపెనీల చట్టం, 2013 మరియు దాని కింద రూపొందించిన నియమాల ప్రకారం, కంపెనీలు తమ వార్షిక సర్వసభ్య సమావేశాలను (ఏజిఎంలు) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మాధ్యమాల (ఓఏవిఎం) ద్వారా నిర్వహించుకోవడానికి మరియు ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్‌గా పంపడానికి వీలు కల్పిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసిన సర్క్యులర్‌లతో చదువుతూ, కంపెనీ యొక్క 20వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) గురువారం జూన్ 26, 2025 మ.03.00 గంటలకు ఎంసిఏ మరియు సెబీ యొక్క సర్క్యులర్‌లకు అనుగుణంగా వీసి ద్వారా జరగనుందని ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడింది.

**పైన పేర్కొన్న ఏజిఎం కోసం, ఎంసిఏ మరియు సెబీ యొక్క సర్క్యులర్‌ల ప్రకారం ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకున్న సభ్యుల ఇ-మెయిల్ అడ్రస్‌లకు ఎలక్ట్రానిక్‌గా పంపబడతాయి.**

ఈ విషయంలో, అన్ని కమ్యూనికేషన్ల కోసం ఇ-మెయిల్ ఐడిలు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో నమోదు చేయబడని సభ్యులు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో వారి ఇ-మెయిల్ ఐడిలను నమోదు చేసుకోవాలని ఇందుమూలంగా అభ్యర్థించడమైనది.

ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్: www.lauruslabs.com లో కూడా అందుబాటులో ఉంటాయి మరియు వీటిని స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.bseindia.com మరియు www.nseindia.com నుండి కూడా పొందవచ్చును.

కంపెనీ సమావేశపు సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యంతో పాటు ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా సమావేశపు సమయంలో అందించిన ఇ-ఓటింగ్ సౌకర్యం ద్వారా కూడా ఓటు వేయవచ్చు మరియు సమావేశపు సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం ఏజిఎం నోటీసులో ఇవ్వబడును.

**డివిడెండ్లు:**

డివిడెండ్ మొత్తాన్ని వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో వారి బ్యాంక్ ఖాతాలకు నేరుగా స్వీకరించడానికి వాటాదారులు తమ బ్యాంక్ ఖాతా వివరాలను నమోదు చేసుకోవాలని / నవీకరించాలని కూడా అభ్యర్థించడమైనది.

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/-
జి.వెంకటేశ్వర్ రెడ్డి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: మే 29, 2025

**M/s. Concord Drugs Limited** (CIN: L24230TG1995PLC020093)
Survey No 249 , Brahmanapally Village Hayathnagar Manadal RR District, Pin - 501511, Telangana.

(Extract of Consolidated & Standalone Audited Financial Results for Year & Quarter Ended 31st March, 2025)
(All Amount in Rs. Lakhs Unless otherwise stated)

| | | STANDALONE FINANCIAL RESULTSCONSOLIDATED | | | | | CONSOLIDATED FINANCIAL RESULTS | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Particulars | 31-Mar-25 | 31-Dec-24 | 31-Mar-24 | 31-Mar-25 | 31-Mar-24 | 31-Mar-25 | 31-Dec-24 | 31-Mar-24 | 31-Mar-25 | 31-Mar-24 |
| 1 | Total Income | 796.89 | 1,077.39 | 1,446.67 | 3,694.65 | 4,327.00 | 1,039.65 | 1,079.94 | 1,564.35 | 4,525.91 | 4,493.38 |
| 2 | Net Profit (Before Tax & Exceptional Item) | 2.06 | 52.07 | -57.89 | 64.13 | 55.85 | 5.80 | 52.69 | -54.74 | 69.14 | 62.90 |
| 3 | Net Profit (After Tax & Exceptional Item) | 0.80 | 22.19 | -35.41 | 29.57 | 41.95 | 22.67 | -33.89 | 33.62 | 47.25 | 62.90 |
| 4 | Total Comprehensive Income | 0.80 | 22.19 | -35.41 | 29.57 | 41.95 | 3.89 | 22.67 | -33.89 | 33.62 | 47.25 |
| 5 | Paid up Capital | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 | 1,000.00 |
| 6 | Other Equity | 2,411.36 | 2,410.56 | 2,381.78 | 2,411.36 | 2,381.78 | 2,411.36 | 2,410.56 | 2,381.78 | 2,411.36 | 2,381.78 |
| 7 | a. Basic (in Rs) | 0.08 | 0.22 | -0.35 | 0.30 | 0.42 | 0.04 | 0.23 | -0.34 | 0.34 | 0.47 |
| 8 | b. Diluted (in Rs) | 0.08 | 0.22 | -0.35 | 0.30 | 0.42 | 0.04 | 0.23 | -0.34 | 0.34 | 0.47 |

Note: 1. The above financial results as reviewed & recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 23-05-2025.
2. The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filled with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing Obligation and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Audited Financial Results are available on Company's website at www.concorddrugs.in and the stock exchange's website at www.bseindia.com.

Place : Hyderabad
Date : 23-05-2025

For and on behalf of the Board
Sd/- S. Nagi Reddy
Chairman & managing Director
DIN: 01764665

## రానున్నది అంతా డిజిటల్ మీడియానే..

- **మాజీ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రానున్నది అంతా డిజిటల్ మీడియానే అని మాజీ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నల్లమల్ల ప్రాంతంలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం 'తెలంగాణ జర్నలిజం.. గతం వర్తమానం భవిష్యత్ మీడియా' అనే అంశంపై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భవిష్యత్ పరిణామం అంతా డిజిటల్ మీడియా జర్నలిజంపై ఆధారపడి ముందుకెళ్తుందన్నారు. పాత్రికేయ మిత్రులు నూతన విధానాలను అవలంబిస్తూ.. సమాజ శ్రేయస్సు కోసం, కొత్త అంశాలు, ఆసక్తికరంగా ఉండే అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తే డిజిటల్ మీడియా అయినా ప్రింట్ మీడియా అయినా వార్తలను పాఠకులు ఆసక్తిగా చదువుతారన్నారు. నూతన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక మాధ్యమాలైనా, డిజిటల్ మీడియా అయినా వాస్తవాలు ఉండాలని సూచించారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో సమాజమంతా తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. మన ముందున్న సవాలను ఎదుర్కొంటూ పరిగెత్తాల్సి ఉంటుందన్నారు. సంప్రదాయక పద్ధతులు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఈ క్రమంలో కొన్ని పత్రికలు మూతపడుతుండగా.. అదే తరుణంలో నూతన డిజిటల్ విధానంలో పత్రికలు పరుగులు పెడుతున్నాయని గుర్తు చేశారు. 1925లో సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రిక ద్వారా మొట్టమొదటి రాజకీయ సామాజిక పత్రిక నడిపించిన చరిత్ర ఉందని, గర్వించదగిన పత్రిక అంటే గోల్కొండ అని చెప్పొచ్చన్నారు. అనంతరం భాష, తప్పొప్పులు, దిద్దుబాటు అనే అంశంపై ఆర్‌వి.రామారావు మాట్లాడారు. స్థానిక ప్రజల భాష అనుగుణంగా మన అక్షరం మాలిక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ వైపే విద్యార్థుల మొగ్గు

- **దోస్త్ మొదటి విడతలో 60,436 మందికి సీట్ల కేటాయింపు**
- **డిగ్రీ కాలేజీల్లో నిజాం టాప్**
- **ఇప్పటికే 97.7 శాతం సీట్ల భర్తీ : బాలకిష్టారెడ్డి**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో బిఎ, బిఎస్‌సి, బికాం, బిబిఎ, బిసిఎ తదితర కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను కేటాయించారు. డిగ్రీలో కామర్స్ కోర్సుకే విద్యార్థులు జై కొట్టారు. ఆ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు మొగ్గు చూపారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ దోస్త్ మొదటి విడతకు 89,572 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. వారిలో 65,191 మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. మొదటి విడతలో 60,436 మందికి సీట్లు కేటాయించామని చెప్పారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయక పోవడం వల్ల 4,755 మందికి సీట్లు కేటాయించలేదని వివరించారు. మొదటి ప్రాధాన్యతకు అనుగుణంగా 42,014 మందికి సీట్లు కేటాయించామని అన్నారు. రెండు, ఇతర ప్రాధాన్యతల ఆధారంగా 18,422 మందికి సీట్లు కేటాయించామని చెప్పారు. కామర్స్‌లో 21,758 మంది, ఫిజికల్ సైన్సెస్‌లో 15,249 మంది, లైఫ్ సైన్సెస్ (జీవ శాస్త్రాలు)లో 11,005 మంది, ఆర్ట్స్‌లో 5,986 మంది, ఇతర కోర్సుల్లో 6,438 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. ఇంగ్లీష్ మీడియంలో 58,575 మంది, తెలుగు మీడియంలో 1,552 మంది, ఉర్దూ మీడియంలో 309 మందికి సీట్లు కేటాయించామన్నారు. సీట్లు పొందిన వారిలో 22,395 మంది అబ్బాయిలు, 38,041 మంది అమ్మాయిలున్నారని అన్నారు.

**74 కాలేజీల్లో సున్నా ప్రవేశాలు**

రాష్ట్రంలో దోస్త్ పరిధిలో 805 డిగ్రీ కాలేజీల్లో 3,71,096 సీట్లున్నాయని బాలకిష్టారెడ్డి చెప్పారు. 74 కాలేజీల్లో సున్నా ప్రవేశాలు నమోదయ్యాయని అన్నారు. రెండు, మూడో విడతలో ఆ కాలేజీల్లో విద్యార్థులు చేరొచ్చని చెప్పారు. ఎస్ఎంఎస్ ద్వారా విద్యార్థుల మొబైల్ నెంబర్లకు సీట్ల కేటాయింపు సమాచారం అందిస్తామని వివరించారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్‌లో రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్‌ను ఈనెల 30 నుంచి వచ్చేనెల ఆరో తేదీ వరకు చేయాలని సూచించారు. సీటును రిజర్వు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ, విశ్వవిద్యాలయ కాలేజీల్లో కేటాయించిన విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణకు లోబడి ఈపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తాత్కాలికంగా అర్హులుగా ఉన్నవారు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటును రిజర్వు చేయకుంటే వారి సీటుతోపాటు రిజిస్ట్రేషన్ కూడా రద్దవుతుందని అన్నారు. మూడో విడ సీట్ల కేటాయింపు తర్వాత ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా పొందిన సీట్లను సంబంధిత కాలేజీల్లో జూన్ 24 నుంచి 28 వరకు రిపోర్టు చేయాలని సూచించారు.

**నేటినుంచి దోస్త్ రెండోవిడత రిజిస్ట్రేషన్**

దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని బాలకిష్టారెడ్డి అన్నారు. రిజిస్ట్రేషన్ గడువు వచ్చేనెల తొమ్మిదో తేదీ వరకు ఉంటుందని వివరించారు. సీట్ల కేటాయింపు వచ్చేనెల 13న ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోనే డిగ్రీ కాలేజీల్లో నిజాం అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. మొదటి విడతలోనే 97.7 శాతం సీట్లు కేటాయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జెడిలు డిఎస్‌ఆర్ రాజేందర్‌సింగ్, పి బాలభాస్కర్, ఉన్నత విద్యామండలి ప్రవేశాల కోఆర్డినేటర్ డి వసుంధర, సాంకేతిక సహాయకుడు సిహెచ్ కిశోర్‌కుమార్, దోస్త్ రాష్ట్ర టెక్నికల్ కోఆర్డినేటర్ ఎ ఇన్నారెడ్డి, సిజిజి సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ పి హేమంత్, సీనియర్ బిజినెస్ అనలిస్టు మతీన్‌బైగ్ తదితరులు పాల్గొన్నారు. సీట్ల కేటాయింపు, ఇతర వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.




ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఫోటోలతో కూడిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బాలకిష్టారెడ్డి, తదితరులు

డిగ్రీలో సీట్లు పొందిన టాపర్లు

| విద్యార్థి పేరు | ఇంటర్‌లో మార్కులు | ర్యాంకు | కేటాయించిన కాలేజీ | కోర్సు |
|---|---|---|---|---|
| 1. పల్లెపంగు వసంత్‌కుమార్ | 99.60 శాతం | 1 | నిజాం, హైదరాబాద్ | బీకాం |
| 2. ఆకునూరి మీనాక్షి | 99.50 శాతం | 2 | ప్రభుత్వ మహిళా కాలేజీ, కరీంనగర్ | లైఫ్‌సైన్సెస్ |
| 3. వి అక్షర | 99.50 శాతం | 3 | కోఠి మహిళా వర్సిటీ, హైదరాబాద్ | లైఫ్‌సైన్సెస్ |
| 4. పెన్మత్స తేజస్వి | 99.50 శాతం | 4 | ప్రభుత్వ మహిళా కాలేజీ, బేగంపేట | ఫిజికల్‌సైన్సెస్ |
| 5. డీకొండ రచన | 99.40 శాతం | 5 | కోఠి మహిళా వర్సిటీ, హైదరాబాద్ | ఫిజికల్‌సైన్సెస్ |

## నేటి నుంచి అమెజాన్ 'వార్డ్‌రోబ్' సేల్

**హైదరాబాద్:** అమెజాన్ ఫ్యాషన్ తన 16వ వార్డ్‌రోబ్ రిఫ్రెష్ సేల్ (డబ్ల్యుఆర్ఎస్)ను ప్రకటించింది. దీన్ని మే 30 నుంచి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇందులో నాలుగు లక్షల స్టైల్ ఉత్పత్తులు సహా కొత్తగా 20 బ్రాండ్లను పరిచయం చేస్తున్నామని అమెజాన్ ఫ్యాషన్ ఇండియా డైరెక్టర్ నిఖిల్ సిన్హా పేర్కొన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

- **జూన్ 8న గాంధీ భవన్ వద్ద నిరసన ప్రదర్శన**
- **లంబాడీ హక్కుల పోరాట సమితి**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

లంబాడీ సామాజిక తరగతికి మంత్రి పదవి ఇవ్వాలని, లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని నంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో గణేష్ నాయక్ మాట్లాడారు. జూన్ 8న లంబాడీ హక్కుల పోరాట సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో చీరలు, గాజులతో గాంధీ భవన్ ముందు వేలాది మంది లంబాడీలతో నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డికి, ఆయన స్పందించని పక్షంలో రాహుల్ గాంధీకి వాటిని పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా గాంధీ భవన్ ముందు చేసే నిరసనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడీ, కోయ, గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## కవిత కొత్త పార్టీ పెడితే స్వాగతిస్తాం

- **ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెడితే స్వాగతిస్తామని ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం సొంత ఆడ బిడ్డను మోసం చేసి నడిరోడ్డుపైకి నెట్టేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన పోరాటయోధుల ఆత్మలు ఘోషించేలా గతంలో బీఆర్ఎస్ పాలన సాగిందని విమర్శించారు. బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేయడానికి ఒప్పందం జరిగిందని కవితనే చెబుతున్నారని, దాన్ని వ్యతిరేకించినందున కెటిఆర్, హరీశ్ ఏకమై కవితను ఒంటరిని చేశారని తెలిపారు. ఇప్పటికైనా కవిత నిజాయితీగా వాస్తవాలు చెబుతున్నారని, ఈ విషయంలో ఉద్యమకారుల తరపున ఆమెను స్వాగతిస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాశనం అవుతుంటే కేటీఆర్ అమెరికాలో మీటింగ్ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. సొంత వ్యాపారాలు, కంపెనీలను చూసుకోవడం కోసమే కేటీఆర్ అమెరికా వెళ్లారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఉంటుందో లేదో తెలియదని, పార్టీని బిజెపిలో విలీనం చేసినా అవినీతిపై దర్యాప్తు ఆగదని, చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. మునిగిపోయే నావ కాంగ్రెస్ కాదు బిఆర్ఎస్ కావచ్చని, తడబాటులో కవిత కాంగ్రెస్ పేరు చెప్పినట్టు ఉన్నారన్నారు. ఆమెను తీరు చూస్తే షర్మిల గుర్తొస్తుందన్నారు.

## ఎంజెపి డిగ్రీ సీట్ల జాబితా విడుదల : సైదులు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

బిసి గురుకుల డిగ్రీ కాలేజీలో 2025-26 విద్యా సంవత్సరానికి అర్హత సాధించిన విద్యార్థుల జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను అభ్యర్థుల మెరిట్, సీటు లభ్యత (సీటు మ్యాట్రిక్స్), వారు ఇచ్చిన ప్రాధాన్యతల ఆధారంగా తయారు చేసినట్టు వెల్లడించారు. విద్యార్థులు తమ సీటు కేటాయింపు స్థితిని అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు శుక్రవారం నుండి వచ్చే నెల ఆరు లోగా తమకు కేటాయించిన కళాశాలకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు ఇచ్చి అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువు లోగా తమకు కేటాయించిన కాలేజీ లో రిపోర్ట్ చేయకపోతే సీటు రద్దవుతుందని తెలిపారు. ఇది మొదటి జాబితా మాత్రమే అనీ, ఇంకా ఖాళీ సీట్లు ఉంటే మరిన్ని కేటాయింపులు చేస్తామని పేర్కొన్నారు. మొదటి జాబితాలో సీటు రాకపోతే తదుపరి జాబితాను వెబ్‌సైట్‌లో చూడొచ్చని తెలిపారు.

## ఇచ్చే వంద రూపాయల కూలి ఎప్పుడిస్తారు?

- **వ్యకాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉపాధి కార్మికుల ధర్నా**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

'ఎండలో మేము పని చేస్తే.. రోజుకు వంద రూపాయల కూలి ఇస్తారు.. అది కూడా సక్రమంగా ఇవ్వకుంటే ఎన్ని రోజులు పస్తులతో పని చేయాలి?.. పని చేసే చోట కనీస సౌకర్యాలూ కల్పించడం లేదు..' అంటూ ఉపాధి హామీ చట్టం కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెళ్లి సైదులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు, పని దినాలను, కూలీల జాబ్ కార్డుల్లో పెద్దఎత్తున కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 15 కోట్ల పని దినాలు అవసరం ఉందని, పైగా గత సంవత్సరం ఎనిమిది కోట్ల పని దినాలను ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 6:5 కోట్లకు తగ్గించిందని వివరించారు. ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు, జాబ్ కార్డు నెంబరు లింకు పేరుతో దేశంలో 7.6 లక్షల కోట్ల జాబ్ కార్డులను తొలగించినట్టు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. చేసిన పనికి కూడా కూలి సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందన్నారు. ఎన్ని నెలలు పస్తులతో ఉండాలని ప్రశ్నించారు. కేరళ వామపక్ష ప్రభుత్వం మాదిరిగా పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పని కల్పించాలని, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆధార్ బేస్ చెల్లింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలోనే జాబ్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు వేతనాలు గతంలో మాదిరిగా మాన్యువల్ పేమెంట్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, మెడికల్ కిట్టు, టెంటు, పనిముట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మహిళా కార్మికుల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, వ్యకాస, సిఐటియు, ఆవాజ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరించిన సినిమాకు, స్మగ్లర్ పాత్రకు గద్దర్ అవార్డులా..?

- **ఇది గద్దర్ ఆశయాలకే అవమానకరం**
- **మతతత్వ సినిమాలకు అవార్డు.. ప్రజాస్వామ్యానికి అప్రతిష్ట : వెంకటేశ్వర్లు**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

చరిత్రను వక్రీకరించిన సినిమాకు, స్మగ్లర్ పాత్ర పోషించిన వ్యక్తికి గద్దర్ అవార్డులివ్వడం గద్దర్ ఆశయాలకే అవమానకరమని, ప్రభుత్వానికి కూడా అప్రతిష్ఠకరమని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. గద్దర్ అవార్డులలో ఉత్తమ చారిత్రక చిత్రంగా రజాకార్ సినిమాను ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ.. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉత్తమ చారిత్రక చిత్రంగా రజాకార్ సినిమాను ఎంపిక చేయడం కాంగ్రెస్ లౌకిక ప్రజాస్వామ్యానికి అప్రతిష్ట అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారం అత్యంత ప్రమాదకరంగా ఉందన్నారు. అలాగే, ఉత్తమ మొదటి చిత్రంగా కల్కీకి ఇచ్చారని, కల్కీ, రజాకార్ చిత్రాలు మతతత్వ, చరిత్రను వక్రీకరించిన సినిమాలు అని విమర్శించారు. మతోన్మాదాన్ని ప్రేరేపించిన సినిమాలకు గద్దర్ పేరుతో అవార్డులు ఇవ్వడం ఆయనను అవమానించడమేనన్నారు. స్మగ్లర్ పాత్రలో నటించిన అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా గద్దర్ అవార్డును ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గద్దర్ అవార్డుల సెలక్షన్ కమిటీ ఏం ప్రామాణికతను పాటించిందని ప్రశ్నించారు. తక్షణమే సెలక్షన్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు సర్వ మతాలను సమానంగా గౌరవించి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సంస్కృతిని అభిమానిస్తారని చెప్పారు. ఇలాంటి మతతత్వ సినిమాలకు సిఎం రేవంత్‌రెడ్డి అవార్డ్స్ ఇవ్వడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా జానపద జేఏసీ చైర్మెన్ మురళీధర్ దేశ్‌పాండే, టిపిఎస్‌కె నగర ఉపాధ్యక్షులు పొన్నం రాజయ్య గౌడ్, ఆది వాసి కళాకారులు పాయం విజయ, మండేపూడి శమంతకమణి, కోప్పల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో గురువారం ఓ కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలం పెదకమలాపురం గ్రామానికి చెందిన పర్సిక హరీశ్ (24) సారపాకలోని ఐటిసి కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం విధులకు హాజరైన ఆయన భవనంపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. భద్రాచలం ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందారు. మృతుని కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని ఐటిసి గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ తెలిపారు. కాగా ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఇంకా మృతుని బంధువులు ఫిర్యాదు చేయలేదని సమాచారం.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం

- **నాణ్యమైన విద్యను పొందుదాం : నర్సిరెడ్డి**
- **నారాయణపేటకు చేరిన పౌరస్పందన వేదిక జాత**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దామని, ప్రభుత్వ బడులు నిలబడాలని చదువులో అంతరాలు పోవాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎ నర్సిరెడ్డి తెలిపారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం చేపట్టిన జీపు జాత గురువారం నారాయణపేటకు చేరుకున్నది. టీఎస్ యూటీఎఫ్ నాయకులు, సీఐటీయూ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్, చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా దగ్గర ప్రజలను ఉద్దేశించి నర్సిరెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కోసం టీఎస్ యూటీఎఫ్‌తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడి గుడ్లు, రాగి జావా అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని కోరారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యాబోధన, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను ప్రయివేటు విద్యావ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ బడి మూత పడితే సమాజానికి నష్టమని, మన ఊరు- మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలిపారు. కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెఎ మంగా, కమిటీ సభ్యులు నాగమణి, కావ్య, ధన మూర్తి, నాయకులు కె భీమయ్య, శశిరేఖ, వెంకట్ నాయక్, గోవిందు, మోహన్, మాణిక్యప్ప, జి. వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ల నిర్మాణంలో భాస్కరరావుది ప్రత్యేక పంథా

- **చిరుప్రాయం నుంచే ఉద్యమ బాటలో**
- **నేడు ఆయన పేరిట సిఐటియు రాష్ట్ర కార్యాలయం ప్రారంభం**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

జీవితంలోని ఆటుపోట్లు, కష్టనష్టాలు మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. 'మనుషులంతా సమానమే' అన్న సమాజ నిర్మాణం కోసం కొట్లాడిన వారు ఎప్పటికీ ఆదర్శనీయులుగా, ఆచరణీయులుగానే ఉంటారు. న్యాయవాదులెందరో ఉంటారు.. 'ఈ హక్కులు మీ కోసమే.. మీ జీవితాలను మెరుగుపర్చేందుకే ట్రేడ్ యూనియన్ చట్టాలు' అంటూ చైతన్యపరిచిన వారు ఎప్పటికీ కార్మికుల గుండెల్లో గూడుకట్టుకుంటారు. ఉన్నత చదువులు చదివినా.. నా జీవితం పేదల కోసమే అని కొట్లాడిన వాళ్లు అమరజీవులుగా నిలిచిపోతారు. అలాంటి కోవలోకి వచ్చే గొప్ప వ్యక్తే నాదెళ్ల విజయ భాస్కరరావు. అందరూ కార్మికోద్యమం నుంచి రాజకీయ నేతలుగా ఎదిగితే ఆయన మాత్రం రాజకీయ నేతగా ఎదిగి చివరకు కార్మికుల హక్కుల కొట్లాడిన మహోన్నత వ్యక్తి. కార్మికోద్యమ నేతగా ఎన్‌విబిగా అందరికీ సుపరిచితులు. ఆకులన్నీ రాలిన చెట్టు కొత్తగా చిగురించిన మాదిరిగానే హైదరాబాద్ మహానగరంలో ఏడు మందితో కలిసి సిపిఎం విస్తరణలో కృషి చేసిన మహనీయుడు. ఆయన వేసిన బీజాలతోనే విస్తరించి ఈనాడు అనేక పరిశ్రమల్లో సిఐటియు గుర్తింపు సంఘం గెలుస్తున్నదనే విషయాన్ని ఎవ్వరూ కాదన్నలేని సత్యం. అలాంటి మహనీయుని పేరిట నిర్మించిన సిఐటియు రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రారంభం కాబోతున్నది. దానికి ముఖ్యఅతిథులు ఆ యూనియన్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్‌సేన్, ఉమ్మడి ఎపి పూర్వ ప్రధాన కార్యదర్శి బివి.రాఘవులు, తదితరులు ముఖ్య అతిథులుగా రాబోతున్నారు.

**కుటుంబ ప్రస్థానం ఇలా...**

ఎన్‌విబిగా సుపరిచితులు అయిన నాదెండ్ల విజయ భాస్కర్‌రావు 1931 జనవరి 9వ తేదీన కృష్ణా జిల్లా చల్లపల్లి దగ్గరల్లోని నాదెళ్లవారి పాలెంలో జన్మించారు. ఆ గ్రామంలో సగం జనాభా కమ్యూనిస్టుల వైపే ఉండేది. చల్లపల్లి జమీందారుకు వ్యతిరేంగా ఉంటూనే తమ హక్కుల కోసం కొట్లాడేవారు. ఆ చైతన్య ప్రభావం ఎన్‌విబిపై స్పష్టంగా ఉంది. పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. తదనంతర కాలంలో తల్లితో కలిసి విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌కు చేరుకున్నారు. 'చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు' నినాదాన్ని ఒంటబట్టించుకున్న ఆయన పోరాటాల్లోనే కాదు చదువుల్లోనూ ఎప్పుడూ ముందే ఉండేవాడు. ఆయన తెలివితేటల్ని గుర్తించి టీచర్లు ఇంజినీరింగ్ కోర్సు చేయాలని సలహా ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కలుగొద్దనే ఉద్దేశంతో బికాం(ఆనర్స్) చదివారు. ఎల్‌ఎల్‌బి పూర్తి చేశారు.

## ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు రెట్టింపు

- **అమ్మకాల్లోనూ భారీ పతనం**

**బెంగళూరు :** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ భారీ నష్టాలను మూటగట్టుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.870 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.416 కోట్ల నష్టాలతో పోల్చితే రెట్టింపు పైగా పెరగడం గమనార్హం. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ కూడా 59.48 శాతం క్షీణించి రూ.611 కోట్లకు పరిమితమయ్యింది. 2023-24 ఇదే క్యూ4లో ఏకంగా రూ.1,508 కోట్ల రెవెన్యూ సాధించింది. 2024-25లో మొత్తంగా రూ.4,645 కోట్ల రెవెన్యూ నమోదు చేయగా.. ఇంతక్రితం ఏడాదిలో ఏకంగా రూ.5,126 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. క్రితం క్యూ4లో కంపెనీ అమ్మకాలు 51,375 యూనిట్లకు పరిమితమయ్యాయి. 2023-24 ఇదే త్రైమాసికంలో 1.15 లక్షల యూనిట్ల అమ్మకాలు చేసింది. ద్విచక్ర ఇవి అమ్మకాల్లో గతేడాది వరకు నెంబర్ వన్‌గా ఓలా ఎలక్ట్రిక్ ఇటీవల మార్కెట్ వాటాలో మూడో స్థానానికి పడిపోయింది. టివిఎస్ మోటార్, బజాజ్ ఆటో ప్రథమ, ద్వితీయ స్థానాల్లోకి వచ్చాయి.

## ఆభరణాల అమ్మకాల్లో రెండంకెల వృద్ధి

- **ఇక్రా రేటింగ్ ఏజెన్సీ అంచనా**

**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో బంగారం ఆభరణాల అమ్మకాల్లో రెండంకెల వృద్ధి చోటు చేసుకోవచ్చని ఇక్రా రేటింగ్ ఏజెన్సీ అంచనా వేసింది. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు బంగారం ధర 33 శాతం పెరిగిందని పేర్కొంది. 2026లో కూడా ధరలు పెరుగుతూనే ఉండొచ్చని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూప్ హెడ్ జితిన్ మక్కర్ పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న శుభ దినాలు బంగారం డిమాండ్‌కు కొంత వరకు మద్దతు ఇవ్వొచ్చన్నారు. గతేడాది బంగారు ఆభరణాల వినియోగం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించిందని.. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో పెరుగుదల ఉండొచ్చని ఇక్రా పేర్కొంది.

## టాటా కెమికల్స్ ఛైర్మన్‌గా వైదొలిగిన చంద్రశేఖరన్

**న్యూఢిల్లీ :** టాటా గ్రూపులో భాగమైన టాటా కెమికల్స్ సంస్థ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ పదవి నుంచి ఎన్ చంద్రశేఖరన్ తప్పుకున్నారు. ఇప్పటి వరకు టాటా కెమికల్స్ బోర్డుకు అధ్యక్షత వహించడం గౌరవంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఈ కొత్త బాధ్యతలను ఎస్ పద్మనాభన్ మే30 నుంచి స్వీకరించనున్నారు. అయితే టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ కొనసాగనున్నారు.

## నువమా వెల్త్ 690 శాతం డివిడెండ్

**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో నువమా వెల్త్ మేనేజ్‌మెంట్ నికర లాభాలు 41 శాతం పెరిగి రూ.255 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.181 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో సంస్థ రెవెన్యూ 29 శాతం పెరిగి రూ.771 కోట్లుగా చోటు చేసుకుంది. 2025-26కు గాను రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.69 లేదా 690 శాతం డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. రికార్డ్ తేదిని జూన్ 3గా నిర్ణయించింది.

## జూరాలకు పోటెత్తిన వరద

- **12 గేట్లు ఎత్తివేత**

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద నీరు పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇప్పటివరకు 12 గేట్లు ఎత్తి దాదాపు 82వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గత 18 ఏళ్ల కాలంలో మే నెలలో జూరాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారని పరీవాహక గ్రామాల ప్రజలు చెబుతున్నారు. మరోవైపు, కర్ణాటక, మహారాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో గురువారం ఉదయం 6,900 క్యూసెక్కుల వరకు ఉన్న వరద నీరు.. మధ్యాహ్నానికి 80 వేల క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టిఎంసిలు. అయితే, మధ్యాహ్నం మూడు గంటల సమయానికి జలాశయంలో నీటినిల్వ 7.682 టిఎంసిలకు చేరింది. సాయంత్రం ఆరు గంటలకు వరద 66 వేల క్యూసెక్కులకు వరద పెరగటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మహారాష్ట్రలోని ఉజని డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా జలాశయంలోకి వరద పోటెత్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గురువారం రాత్రి వరకు జూరాలకు వచ్చే వరద లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## డెట్టాల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ధోనీ

**న్యూఢిల్లీ :** క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీని తమ బ్రాండ్ అంబాసీడర్‌గా నియమించుకున్నట్లు డెట్టాల్ తెలిపింది. దీంతో తమ సబ్బులు, బాడీవాష్, హ్యాండ్ వాష్ శ్రేణీ ఉత్పత్తులకు ఆయన ప్రచారం కల్పించనున్నారని ఆ సంస్థ పేర్కొంది. డెట్టాల్ కొత్త క్యాంపెయిన్ డెట్టాల్ ఐసి కూల్ కోసం డెట్టాల్‌తో జత కట్టడం తనకు ఎంతో ఉత్సాహంగా ఉందని ధోనీ పేర్కొన్నారు.

## ఇండెల్ మనీ ఎయుఎంలో 52 శాతం వృద్ధి

**ముంబయి :** నాన్ బ్యాంకింగేతర పసిడి తనఖా సంస్థ ఇండెల్ మనీ ఏడాదికేడాదితో పోల్చితే 2024-25లో అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) 52 శాతం పెరిగి మొత్తం ఆస్తులు రూ.2,400 కోట్లకు చేరినట్లు తెలిపింది. సంస్థ లాభాలు 10 శాతం వృద్ధితో రూ.61 కోట్లుగా నమోదయినట్లు పేర్కొంది. నిరర్థక ఆస్తులు 3.17 శాతం నుంచి ఏకంగా 1.35 శాతానికి తగ్గినట్లు వెల్లడించింది.

## జెట్రోతో మారుతి సుజుకి ఒప్పందం

**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా గురువారం జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో)తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా భారత్, జపాన్‌లోని స్టార్టప్ సంస్థలకు మద్దతును అందిచనున్నట్లు మారుతి సుజుకి పేర్కొంది. పరస్పరం వ్యాపార అవకాశా లను కల్పించనున్నట్లు తెలిపింది. మారుతి సుజుకి సిఇఒ, ఎండి మిసషి టకెచి సమక్షంలో ఆ సంస్థ డిజిటల్ ఎంటర్‌ప్రైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తపన్ సాహు, జెట్రో చీఫ్ డైరెక్టర్ జనరల్ టకెసి సుజుకి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

## దక్షిణాదికి సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో'

**గూర్‌గావ్ :** సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' సీజన్ 4 దక్షిణాదికి విస్తరించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ కార్యక్రమంలో యువత ఆధారిత ఆవిష్కరణలకు ప్రోత్సాహాన్ని అందించనున్నట్లు పేర్కొంది. ద్యార్థుల వినూత్న ప్రాజెక్టుల్లోంచి నాలుగు విజేత జట్లకు రూ.1 కోటి అందించనున్నట్లు తెలిపింది.